# ఆదికాండము 29 వ అధ్యాయము

## యాకోబు హారాను బావి దగ్గర

యాకోబు బయలుదేరి తూర్పు జనుల దేశమునకు వెళ్ళెను. 2 అతడు చూచినప్పుడు పొలములో ఒక బావి కనబడెను. అక్కడ
దానియొద్ద గొఱ్ఱెల మందలు మూడు పండుకొని యుండెను; కాపరులు మందలకు ఆ బావి నీళ్లు పెట్టుదురు; ఒక పెద్దరాయి ఆ బావి
మీద మూతవేసి యుండెను. 3 అక్కడికి మందలన్నియు కూడి వచ్చునప్పుడు బావిమీదనుండి ఆ రాతిని పొర్లించి, గొఱ్ఱెలకు నీళ్లు పెట్టి
తిరిగి బావిమీది రాతిని దాని చోటనుంచుదురు. 4 యాకోబు వారిని చూచి–అన్నలారా, మీరెక్కడివారని అడుగగా వారు – మేము
హారాను వారమనిరి. 5 అతడు–నాహోరు కుమారుడగు లాబానును మీరెరుగుదురా అని వారినడుగగా వారు ఎరుగుదుమనిరి.
6 మరియు అతడు–అతడు క్షేమముగా ఉన్నాడా అని అడుగగా వారు– క్షేమముగానే ఉన్నాడు; ఇదిగో అతని కుమార్తెయైన రాహేలు
గొఱ్ఱెల వెంట వచ్చుచున్నదని చెప్పిరి. 7 అతడు–ఇదిగో ఇంక చాలా ప్రొద్దు ఉన్నది, పశువులను పోగుచేయు వేళకాలేదు, గొఱ్ఱెలకు నీళ్లు
పెట్టి, పోయి వాటిని మేపుడని చెప్పగా 8 వారు–మందలన్నియు పోగుకాక మునుపు అది మావలన కాదు, తరువాత బావిమీదనుండి
రాయి పొర్లించుదురు; అప్పుడే మేము గొఱ్ఱెలకు నీళ్లు పెట్టుదుమనిరి.

**Chapter 29 :*Jacob comes to the well of Haran*.** 29:1 Then Jacob went on his journey, and came into the land of the people of the east. 29:2 And he looked, and behold a well in the field, and, lo, there *were* three flocks of sheep lying by it; for out of that well they watered the flocks: and a great stone *was* upon the well's mouth. 29:3 And thither were all the flocks gathered: and they rolled the stone from the well's mouth, and watered the sheep, and put the stone again upon the well's mouth in his place. 29:4 And Jacob said unto them, My brethren, whence *be* ye? And they said, Of Haran *are* we. 29:5 And he said unto them, Know ye Laban the son of Nahor? And they said, We know *him.* 29:6 And he said unto them, *Is* he well? And they said, *He is* well: and, behold, Rachel his daughter cometh with the sheep. 29:7 And he said, Lo, *it is* yet high day, neither *is it* time that the cattle should be gathered together: water ye the sheep, and go *and* feed *them.* 29:8 And they said, We cannot, until all the flocks be gathered together, and *till* they roll the stone from the well's mouth; then we water the sheep.

## రాహేలుతో కలయిక –లాబాను ఆతిధ్యము

9 అతడు వారితో ఇంక మాటలాడుచుండగా రాహేలు తన తండ్రి గొఱ్ఱెల మందను తోలుకొని వచ్చెను; ఆమె వాటిని మేపునది.
10 యాకోబు తన తల్లి సహోదరుడైన లాబాను కుమార్తెయగు రాహేలును, తన తల్లి సహోదరుడగు లాబాను గొఱ్ఱెలను చూచినప్పుడు
అతడు దగ్గరకు వెళ్లి బావిమీదనుండి రాతిని దొర్లించి తన తల్లి సహోదరుడగు లాబాను గొఱ్ఱెలకు నీళ్లు పెట్టెను. యాకోబు రాహేలును
ముద్దుపెట్టుకొని యెలుగెత్తి యేడ్చెను. 11 మరియు యాకోబు తాను ఆమె తండ్రి బంధువుడనియు, రిబ్కా కుమారుడనియు రాహేలుతో
చెప్పినప్పుడు 12 ఆమె పరుగెత్తికొని పోయి తన తండ్రితో చెప్పెను. 13 లాబాను తన సహోదరి కుమారుడైన యాకోబు సమాచారము
వినినప్పుడు అతనిని ఎదుర్కొనుటకు పరుగెత్తికొనివచ్చి అతని కౌగిలించి ముద్దు పెట్టుకొని తన యింటికి తోడుకొని పోయెను. అతడు ఈ
సంగతులన్నియు లాబానుతో చెప్పెను. 14అప్పుడు లాబాను–నిజముగా నీవు నా ఎముకయు నా మాంసమునైయున్నావు అనెను. అతడు
నెల దినములు అతనియొద్ద నివసించిన తరువాత

***His interview with Rachel, Laban entertains him.*** 29:9 And while he yet spake with them, Rachel came with her father's sheep: for she kept them. 29:10 And it came to pass, when Jacob saw Rachel the daughter of Laban his mother's brother, and the sheep of Laban his mother's brother, that Jacob went near, and rolled the stone from the well's mouth, and watered the flock of Laban his mother's brother. 29:11 And Jacob kissed Rachel, and lifted up his voice, and wept. 29:12 And Jacob told Rachel that he *was* her father's brother, and that he *was* Rebekah's son: and she ran and told her father. 29:13 And it came to pass, when Laban heard the tidings of Jacob his sister's son, that he ran to meet him, and embraced him, and kissed him, and brought him to his house. And he told Laban all these things. 29:14 And Laban said to him, Surely thou *art* my bone and my flesh. And he abode with him the space of a month.

## రాహేలు కొరకు ఒప్పందము – లాబాను మోసం

15 లాబాను–నీవు నా బంధువుడవై నందున ఊరకయే నాకు కొలువు చేసెదవా? నీకేమి జీతము కావలెనో చెప్పుమని యాకోబు
నడిగెను. 16 లాబాను కిద్దరు కుమార్తెలుండిరి. వారిలో పెద్దదాని పేరు లేయా; చిన్నదాని పేరు రాహేలు. 17 లేయా జబ్బు కండ్లు
గలది; రాహేలు రూపవతియు సుందరియునై యుండెను. 18 యాకోబు రాహేలును ప్రేమించి– నీ చిన్న కుమార్తెయైన రాహేలు కోసము
నీకు ఏడు సంవత్సరములు కొలువు చేసెదననెను 19 అందుకు లాబాను – ఆమెను అన్యునికిచ్చుట కంటె నీ కిచ్చుట మేలు. నా
యొద్దనుండుమని చెప్పగా 20 యాకోబు రాహేలు కోసము ఏడు సంవత్సరములు కొలువు చేసెను. అయినను అతడు ఆమెను

ప్రేమించుటవలన అవి అతనికి కొద్ది దినములుగా తోచెను. 21 తరువాత యాకోబు - నా దినములు సంపూర్ణమైనవి గనుక నేను నా భార్యయొద్దకు పోవునట్లు ఆమెను నాకిమ్మని లాబాను నడుగగా 22 లాబాను ఆ స్థలములోనున్న మనుష్యుల నందరిని పోగుచేసి విందు చేయించి 23 రాత్రివేళ తన కుమార్తెయైన లేయాను అతనియొద్దకు తీసికొని పోగా యాకోబు ఆమెను కూడెను. 24 మరియు లాబాను తన దాసియైన జిల్పాను తన కుమార్తెయైన లేయాకు దాసిగా ఇచ్చెను. 25 ఉదయమందు ఆమెను లేయా అని యెరిగి అతడు లాబానుతో నీవు నాకు చేసిన పని యేమిటి? రాహేలు కోసరమే గదా నీకు కొలువు చేసితిని ఎందుకు నన్ను మోసపుచ్చితివనెను. 26 అందుకు లాబాను-పెద్దదానికంటె ముందుగా చిన్నదాని నిచ్చుట మాదేశ మర్యాద కాదు. 27 ఈమె యొక్క వారము సంపూర్ణము చేయుము; నీవిక యేడు సంవత్సరములు నాకు కొలువు చేసిన యెడల అందుకై ఆమెను కూడ నీకిచ్చెదమని చెప్పగా 28 యాకోబు ఆలాగు చేసి ఆమె వారము సంపూర్తియైన తరువాత రాహేలును అతనికి భార్యగా ఇచ్చెను. 29 మరియు లాబాను తన దాసియగు బిల్హాను తన కుమార్తెయైన రాహేలుకు దాసిగా ఇచ్చెను. 30 యాకోబు రాహేలును కూడెను. మరియు అతడు లేయాకంటె రాహేలును బాగుగా ప్రేమించి అతనికి మరియేడేండ్లు కొలువు చేసెను.

***Jacob's covenant for Rachel, Laban's deceit.*** 29:15 And Laban said unto Jacob, Because thou *art* my brother, shouldest thou therefore serve me for nought? tell me, what *shall* thy wages *be?* 29:16 And Laban had two daughters: the name of the elder *was* Leah, and the name of the younger *was* Rachel. 29:17 Leah *was* tender eyed; but Rachel was beautiful and well favoured. 29:18 And Jacob loved Rachel; and said, I will serve thee seven years for Rachel thy younger daughter. 29:19 And Laban said, *It is* better that I give her to thee, than that I should give her to another man: abide with me. 29:20 And Jacob served seven years for Rachel; and they seemed unto him *but* a few days, for the love he had to her. 29:21 And Jacob said unto Laban, Give *me* my wife, for my days are fulfilled, that I may go in unto her. 29:22 And Laban gathered together all the men of the place, and made a feast. 29:23 And it came to pass in the evening, that he took Leah his daughter, and brought her to him; and he went in unto her. 29:24 And Laban gave unto his daughter Leah Zilpah his maid *for* an handmaid. 29:25 And it came to pass, that in the morning, behold, it *was* Leah: and he said to Laban, What *is* this thou hast done unto me? did not I serve with thee for Rachel? wherefore then hast thou beguiled me? 29:26 And Laban said, It must not be so done in our country, to give the younger before the firstborn. 29:27 Fulfil her week, and we will give thee this also for the service which thou shalt serve with me yet seven other years. 29:28 And Jacob did so, and fulfilled her week: and he gave him Rachel his daughter to wife also. 29:29 And Laban gave to Rachel his daughter Bilhah his handmaid to be her maid. 29:30 And he went in also unto Rachel, and he loved also Rachel more than Leah, and served with him yet seven other years.

# లేయా కుమారులు

31 లేయా ద్వేషింపబడుట యెహోవా చూచి ఆమె గర్భము తెరిచెను, రాహేలు గొడ్రాలై యుండెను. 32 లేయా గర్భవతియై కుమారుని కని, యెహోవా నా శ్రమను చూచియున్నాడు గనుక నా పెనిమిటి నన్ను ప్రేమించును గదా అనుకొని అతనికి రూబేను (ఇదిగో ఒక కుమారుడు) అను పేరు పెట్టెను. 33 ఆమె మరల గర్భవతియై కుమారుని కని-నేను ద్వేషింపబడితినన్న సంగతి యెహోవా విన్నాడు గనుక ఇతని కూడ నాకు దయచేసెననుకొని అతనికి షిమ్యోను (వినే వాడొకడు) అను పేరు పెట్టెను. 34 ఆమె మరల గర్భవతియై కుమారుని కని-తుదకు ఈసారి నా పెనిమిటి నాతో హత్తుకొని యుండును; అతనికి ముగ్గురు కుమారులను కంటినను కొనెను. అందుచేత అతనికి లేవి (దగ్గరగా హత్తుకొను) అను పేరు పెట్టెను. 35 ఆమె మరల గర్భవతియై కుమారునికని- ఈసారి యెహోవాను స్తుతించెద ననుకొని యూదా (స్తుతి) అను పేరు పెట్టెను. అప్పుడామెకు కానుపు ఉడిగెను.

***Leah's sons.*** 29:31 And when the LORD saw that Leah *was* hated, he opened her womb: but Rachel *was* barren. 29:32 And Leah conceived, and bare a son, and she called his name Reuben: for she said, Surely the LORD hath looked upon my affliction; now therefore my husband will love me. 29:33 And she conceived again, and bare a son; and said, Because the LORD hath heard that I *was* hated, he hath therefore given me this *son* also: and she called his name Simeon. 29:34 And she conceived again, and bare a son; and said, Now this time will my husband be joined unto me, because I have born him three sons: therefore was his name called Levi. 29:35 And she conceived again, and bare a son: and she said, Now will I praise the LORD: therefore she called his name Judah; and left bearing.